PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 169 | 23 బుధవారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# రాజకీయం కోసం గురువుల పై దాడులా?

ఏపీ బ్యూరో(ప్రజా సీమ)

రాజకీయ క్రీడల్లో భాగంగా రాజకీయాల కోసం క్రీడాకారులను, క్రీడల వల్ల ఉద్యోగాలు పొందిన క్రీడా ఉపాధ్యాయుల పై ప్రభావం పడేలా దాడులకు దిగి, వారిపై అనుచిత వ్యాఖ్యలు, దాడులు చేయడం పద్ధతి కాదని కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి లు తెలియజేశారు. సోమవారం విజయవాడ శాప్ కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణులు క్రీడా ఉపాధ్యాయులపై వ్యవహరించిన తీరు పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు, క్రీడాకారులకు రాజకీయాల తో పనిలేదని, ఎంతోమంది క్రీడాకారులు వైసీపీ పాలనలో కూడా సర్టిఫికెట్లు పొంది ఉన్నారని, నేడు ఆ సర్టిఫికెట్లు కూడా నకిలీవని చెబుతూ క్రీడాకారులను అవమానపరిచేలా, క్రీడల వల్ల ఉద్యోగాలు పొందిన వారిని అవమానిస్తూ మాట్లాడడం సరికాదని, తప్పు జరిగి ఉంటే వాటిపై న్యాయపరంగా పోరాడే అవకాశం ఉందని, అలా కాకుండా క్రీడా ఉపాధ్యాయులపై భౌతిక దాడులు దిగడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, వారు పని చేసే పాఠశాలల వద్ద వారికి ఇబ్బందులు కలిగించడం మంచి పద్ధతి కాదని, ఇలా వ్యవహరించడం వలన భవిష్యత్తులో క్రీడాకారులు క్రీడలు ఆడాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని, క్రీడలను, క్రీడాకారులను, క్రీడల వల్ల ఉద్యోగాలు పొందే వారి మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం రాజకీయ పార్టీలకు తగదని వారు తెలియజేశారు.దేశం తరుపున ప్రాతినిధ్యం వహించిన వారిని కూడా నకిలీ అని చెప్పడం చూస్తుంటే మీ రాజకీయం కోసం ఏళ్ల తరబడి నిరుపేద కుటుంబం నుండి కష్టపడిన క్రీడాకారుల భవిష్యత్తు కు అడ్డుగోడలా వ్యవహరించడం వల్ల రాష్ట్రం లో క్రీడల భవిష్యత్తు అంధకారం అవుతుందని వారు తెలియజేశారు.

**క్రీడాకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు:**

ఏళ్ల తరబడి మైదానంలో చెమటోడ్చి, కఠిన శ్రమతో పతకాలు సాధించి, ప్రభుత్వం ని నిర్దేశించిన నిబంధనలకు లోబడి న్యాయబద్ధంగా ఉద్యోగాలు సాధించిన క్రీడాకారుల పై రాజకీయ పార్టీల నాయకులు, వారి అనుచరులు దాడులు చేయడం దుర్మార్గం అని,సమాజం గౌరవించే ఉపాధ్యాయ వృత్తికి ఎంపికైన వారిపై నీచపు వ్యాఖ్యలు చేయడం, అసభ్యకర పదజాలంతో దూషించడం నాగరిక సమాజం తలదించుకునే చర్య అని, విధి నిర్వహణకు సిద్ధమవుతున్న ప్రభుత్వ ఉద్యోగులపై, భావి భారత పౌరులను



తీర్చిదిద్దే స్పోర్ట్స్ టీచర్లపై జరిగిన ఈ భౌతిక దాడులను, అనుచిత ప్రవర్తనను సమా జం లోని అన్ని వర్గాలు ముక్తకంఠంతో ఖండిం చాలనీ, దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకో వాలనీ, క్రీడాకారుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే భవిష్యత్తు లో క్రీడాకారులు ఇబ్బందులు పడ తారని, బాధితులకు క్రీడా లోకం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు.

**క్రీడా ఉపాధ్యాయుల పై దాడులు తగదు**

**ఇలాంటి ఘటనలు క్రీడాకారుల మనో ధైర్యాన్ని దెబ్బ తీస్తాయి,,**

**తప్పులు జరిగి ఉంటే న్యాయపరం పోరాడవచ్చు**

**కష్టపడ్డ క్రీడాకారుల సర్టిఫికెట్స్ నకిలీ అనడం సరికాదు,,**

**క్రీడలు,క్రీడాకారులు రాజకీయాలకు అతీతం**

**సాఫ్టు బాల్ కడప జిల్లా సెక్రెటరీ రామసుబ్బారెడ్డి**

## 'వందేమాతరం పాడకపోతే...' సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

- వందేమాతరం పాడనంత మాత్రాన క్రిమినల్ చర్యలు కుదరవన్న సుప్రీంకోర్టు
- మతపరమైన, మనస్సాక్షికి సంబంధించిన అభ్యంతరాలకు రక్షణ
- జాతీయ గీతంగా వందేమాతరం హోదాను ప్రశ్నించలేమని స్పష్టీకరణ
- గాయకుడు టీఎం కృష్ణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు



వందేమాతరం గీతాన్ని ఆలపించలేదన్న కారణంతో వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మతపరమైన విశ్వాసాలు లేదా మనస్సాక్షికి సంబంధించిన కారణాలతో ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి నిరాకరిస్తే, వారిపై ఎటువంటి శిక్షార్హమైన చర్యలు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ...మిగతా 2 లో...

## అమెరికాకు ఇరాన్ కీలక ఆఫర్.. దిగొచ్చిన చమురు ధరలు

- హర్మూజ్ జలసంధి తెరవడానికి సిద్ధమన్న ఇరాన్
- అమెరికా సైనిక ఒత్తిడి తగ్గించాలని షరతు
- పోర్టుల దిగ్బంధనం ఎత్తివేయాలని డిమాండ్
- మధ్యవర్తుల ద్వారా అమెరికాకు ప్రతిపాదన
- చమురు ధరలు 99 డాలర్ల దిగువకు పతనం



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది. మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం.

...మిగతా 2 లో...



## తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన.. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక...

- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు అంచనా

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని పేర్కొంది. ...మిగతా 2 లో...

# ఏపీ పట్టణాలకు కొత్త కళ..

## రూ.11,359 కోట్ల భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం



- రాష్ట్రవ్యాప్తంగా రూ.11,359 కోట్ల పట్టణ అభివృద్ధి పనులకు శ్రీకారం
- హెచ్ఏఎం పద్ధతిలో తొలిసారిగా 123 మున్సిపాలిటీల్లో పనుల ప్రారంభం
- కుప్పం నుంచి లాంఛనంగా పనులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కుల నిర్మాణం లక్ష్యం
- శాంతిపురం వద్ద హంద్రీనీవా కాలువకు జలహారతి ఇవ్వనున్న ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణాల రూపురేఖలను సమూలంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం నుంచి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 106 నియోజకవర్గాల పరిధిలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో ఏకకాలంలో పనులు మొదలు కానున్నాయి. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.7,469 కోట్లు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలో ప్రత్యేకంగా రూ.3,890 కోట్ల విలువైన పనులను చేపట్టనున్నారు. ఈ నిధులతో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రోడ్ల నిర్మాణానికి రూ.4,656 కోట్లు, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటుకు రూ.88 కోట్లు, కొత్త స్ట్రీట్ లైటింగ్ కోసం రూ.247 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.509 కోట్లు కేటాయించారు. ఈ కార్యక్రమం పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల మేర స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తాయి.పట్టణ స్థానిక సంస్థలపై ఒకేసారి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పనులను హెచ్ఏఎం పద్ధతిలో అమలు చేస్తోంది. ఈ విధానంలో కాంట్రాక్టర్లు తమ సొంత నిధులతో పనులు పూర్తిచేయగా, ప్రభుత్వం వారికి వార్షిక వాయిదాల రూపంలో చెల్లింపులు చేస్తుంది. కుప్పంలో పనులు ప్రారంభించిన తర్వాత సీఎం చంద్రబాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, మునిసిపల్ శాఖ అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేయనున్నారు.ఈ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీనీవా కాలువను సందర్శించి కృష్ణా జలాలకు సీఎం జలహారతి ఇవ్వనున్నారు. అనంతరం ఈసీ పాల్టీ షెడ్ కార్యక్రమం కింద ఎంపికైన కొందరు లబ్ధిదారులతో ముచ్చటించి, మధ్యాహ్నం పార్టీ కేడర్‌తో జరిగే సమావేశంలో పాల్గొననున్నారు. ...మిగతా 2 లో...

# చిన్న పిల్లల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలి : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఈ దుర్ఘటనలో ఇంకా 23 మంది పసిపిల్లలు గాయపడిన నేపథ్యంలో వెంటనే మెరుగైన చికిత్స అందించి వారి ప్రాణాలు కాపాడాలన్నారు. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగి, అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డే ఈ సంఘటనకు పూర్తి బాధ్యత వహించాలన్నారు.రిమ్స్ హాస్పిటల్‌లో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు బీఆర్ఎస్ జిల్లా నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించినా మొద్దునిద్ర పోయిన రేవంత్ సర్కారులో కనీస చలనం కనిపించలేదు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించడం, కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందన్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తనిఖీ చేయించి ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రేవంత్ సర్కారు చేతకానితనం వల్ల తమ పసిపిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# త్రిశూల్ యూత్ గణనాథునికి రూ.10 వేల చందా అందించిన చందుపట్ల అమిత్ రెడ్డి

(ప్రజా సీమ )

మంథని పట్టణంలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధునికి మంథని చెందిన ఎన్నారై చంద్రుపట్ల అమిత్ రెడ్డి 10వేల రూపాయల చందాను తన వంతుగా నిర్వహకులకు అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకోగా నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. గతంలో మంథని పోలీస్ పటేల్ గా పనిచేసిన చంద్రుపట్ల సీతారామ్ రెడ్డి మనుమడైన అమిత్ రెడ్డి ఉద్యోగరీత్యా అమెరికాలో పనిచేస్తూ ప్రస్తుతం మంథనిలోనే ఉంటూ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాడు. అందులో భాగంగా అడిగిన వారిని తన వంతుగా విరాళాలను అందజేస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువకులను ప్రోత్సహిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో త్రిశూల్ యూత్ అధ్యక్షుడు శివసాయి,సాయి అఖిల్, అఖిల్, విష్ణు, రోహిత్, శివ, చేతన్, సాయి, వివేక్, సాయి, తేజు, బబ్లూ, సుజిత్, రోహిత్, రాకేష్, రాజు (రాంచరణ్), సాయి కుమార్, రాజు, చిన్నా, లలిత్ కుమార్, రాజకుమార్, చరణ్ (చోటు), వరుణ్ తేజ్, ఇంద్ర, హర్ష, నిఖిల్,సాయి వినయ్, మణిదీప్, రాంచరణ్, ఈశ్వర్, శివ,మణిదీప్ కుమార్, శ్రీనాథ్, రోహన్, రవీందర్, శివమణి, అభిలాష్, పవన్ కుమార్, అనిల్ లు పాల్గొన్నారు.



# మా భూమిని మాకు ఇప్పించండి

## -అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

## -బాధితురాలు కోయిల్ కార్ శైలజ ఆవేదన

(ప్రజా సీమ )

తన తాత, తండ్రి నుంచి వారసత్వంగా రావాల్సిన భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ బాధితురాలు కోయిల్ కార్ శైలజ ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తన గోడును వెళ్లబోసింది.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. తన తాత ఆన్ కార్ రాజయ్య పేరు మీద 997 సర్వే నెంబర్ లో 5 ఎకరాల 36 గుంటల భూమి ఉండేదని తెలిపింది. తాత తర్వాత ఆ భూమి తన కుమారులైన ఆన్ కార్ కిషన్, ఆన్ కార్ శంకర్ లకు సమానంగా రావాల్సి ఉందని చెప్పింది.తన తండ్రి ఆన్ కార్ కిషన్ చనిపోయిన తర్వాత తన బాబాయి ఆన్ కార్ శంకర్ ఆ మొత్తం భూమిని తన పేరు మీద దొంగ పట్టా చేయించుకున్నాడని ఆరోపించింది. తమకు రావాల్సిన వాటా భూమిని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వాపోయింది.5 ఎకరాల 36 గుంటల్లో తమకు రావాల్సిన 2 ఎకరాల 38 గుంటల భూమికి గాను కేవలం 10 గుంటల భూమిని మాత్రమే దాన సెటిల్మెంట్ కింద ఇచ్చాడని, మిగిలిన 2 ఎకరాల 28 గుంటల భూమిని ఇవ్వడం లేదని తెలిపింది. తమ తాత భూమిని దొంగచాటుగా తన పేరు మీద పట్టా చేయించుకుని ఇతరులకు అమ్ముకుంటున్నాడని ఆమె ఆరోపించింది.తమకు న్యాయం చేయాలని కోరుతూ మంథని ఆర్డీవో, తహసీల్దార్ చుట్టూ పలుమార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించడం లేదని వాపోయింది.తనకు న్యాయపరంగా రావాల్సిన 2 ఎకరాల 28 గుంటల భూమిని ఇప్పించాలని, ఒకవేళ న్యాయం జరగకపోతే హైకోర్టును ఆశ్రయిస్తానని ఈ సందర్భంగా బాధితురాలు కోయిల్ కార్ శైలజ హెచ్చరించింది.




# రైతులకు జూరాల నీళ్లొదిలితే తాగునీరెట్ల.. మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను సరైన పద్ధతిలో ఉపయోగించుకొనే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాజకీయం కోసం ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు.శ్రీశైలం నుంచి ఇప్పటివరకు నాగార్జునసాగర్‌కు చుకనీరు కూడా వదలలేదని చెప్పారు. విద్యుదుత్పత్తి ద్వారా మాత్రమే కొంతనీటిని సాగర్‌కు వదిలినట్టు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జూరాల దగ్గర ఎందుకు అదనపు రిజర్వాయర్‌ను నిర్మించలేదు అని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. జూరాలకు నీటి విడుదల కోసం కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడే ప్రయత్నం ఇప్పటికే చేస్తున్నామని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 90శాతం పూర్తి చేశామని కేసీఆర్ చెప్పుకొన్నారని, ఇంకా మూడు నెలలైతే తప్ప నార్లాపూర్ పంపులు ఆన్ కావని చెప్పారు.

# జూరాల కోసం బెంగళూరుకు తెలంగాణ మంత్రులు

మొదటిపేజీ తరువాయి

ఈ పర్యటనలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేల బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశం కానుంది. ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి జూరాల ప్రాజెక్టుకు సాగునీటిని విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయనున్నారు.అంతకుముందు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. జూరాల ప్రాజెక్టు నీటి అవసరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చల అనంతరం, కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు మంత్రుల బృందం నేడు సాయంత్రం బెంగళూరుకు పయనం కానుంది. ఇరు రాష్ట్రాల మధ్య జరిగే ఈ ద్వైపాక్షిక చర్చల ద్వారా జూరాల ఆయకట్టు రైతులకు తగిన ఊరట లభిస్తుందని తెలంగాణ ప్రభుత్వం ఆశిస్తోంది.

# తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన.. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక...

మొదటిపేజీ తరువాయి

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు.ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# కామరాజర్ పేరుతో అల్పాహార పథకం...

మొదటిపేజీ తరువాయి

చెన్నైలోని తిరువాన్మియూర్‌లో ఉన్న ఓ ప్రభుత్వ పాఠశాలలో సీఎం విజయ్ ఈ విస్తరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించి, వారితో కలిసి కూర్చొని భోజనం చేశారు. ఈ విస్తరణ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15,454 ప్రభుత్వ, ప్రభుత్వ-ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 15.3 లక్షల మంది విద్యార్థులు అదనంగా లబ్ధి పొందనున్నారు. ఈ పథకం కింద మొత్తం ప్రయోజనం పొందేవారి సంఖ్య 34.64 లక్షలకు చేరనుంది.పథకం విస్తరణ కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అదనంగా రూ. 217.63 కోట్లను కేటాయించింది. దీంతో ఈ పథకం మొత్తం వార్షిక బడ్జెట్ సుమారు రూ. 724 కోట్లకు పెరిగింది. వాస్తవానికి ఈ అల్పాహార పథకాన్ని 2022లో గత డీఎంకే ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న ఎం.కె. స్టాలిన్ ప్రాథమిక తరగతుల కోసం ప్రారంభించారు. ఇప్పుడు విజయ్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించడమే కాకుండా, దాని పరిధిని పెంచి దివంగత నేత కామరాజర్ పేరు పెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు ప్రారంభమైనప్పటికీ, కొన్ని జిల్లాల్లో ఉపఎన్నికల కారణంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అక్కడ తాత్కాలికంగా వాయిదా వేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆద్యుడిగా పేరుగాంచిన కామరాజర్ పేరును ఈ పథకానికి పెట్టడం ద్వారా ఆయన వారసత్వాన్ని గౌరవించినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# జూరాలకు నీళ్లివ్వండి...

రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మేగా రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కర్ణాటక సీఎంతో చర్చించాల్సిన అంశాలపై వారితో మాట్లాడారు.అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు శివకుమార్‌తో భేటీ కానున్నారు. జూరాలకు నీరు ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఐదు టీఎంసీల నీటిని ఒకేసారి కాకుండా విడతల వారీగా విడుదల చేయాలని కోరనున్నారు.జూరాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. దీంతో జూరాల నీటి వ్యవహారం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

# 'వందేమాతరం పాడకపోతే...' సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో, జాతీయ గీతంగా వందేమాతరం హోదాను న్యాయస్థానాలు సమీక్షించలేవని కూడా స్పష్టం చేసింది.ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ సర్క్యులర్‌ను, అలాగే జాతీయ చిహ్నాలను అవమానించకుండా నిరోధించే చట్టం-2026 సవరణను టీఎం కృష్ణ సవాల్ చేశారు. గీతంలోని చివరి నాలుగు చరణాలలో హిందూ దేవతల ప్రస్తావన ఉండటం రాజ్యాంగబద్ధమైన లౌకిక స్ఫూర్తికి, మత స్వేచ్ఛకు విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.విచారణ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, "వందేమాతరం సుదీర్ఘ కాలంగా జాతీయ గీతంగా కొనసాగుతోంది, దాని హోదాను మేము ప్రశ్నించలేము" అని వ్యాఖ్యానించింది. అయితే, ఆర్టికల్స్ 25, 26 ప్రకారం మత విశ్వాసాలు లేదా వ్యక్తిగత విచక్షణ కారణంగా ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి అభ్యంతరం వ్యక్తం చేస్తే, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. వ్యక్తులు తమ ఇష్టానుసారం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చరణాలను పాడవచ్చని లేదా అస్సలు పాడకుండా ఉండవచ్చని కోర్టు అభిప్రాయపడింది.1986 నాటి చరిత్రాత్మక బిజో ఇమ్మాన్యుయేల్ కేసులో, మత విశ్వాసాల కారణంగా జాతీయ గీతాన్ని పాడలేమని కోరిన జెహోవా సాక్షుల విభాగానికి చెందిన విద్యార్థులకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. ప్రాథమిక హక్కులను ప్రాథమిక విధులు అధిగమించలేవని ఆ తీర్పు స్పష్టం చేసిందని పేర్కొంది. ప్రస్తుత పిటిషన్‌లో కేవలం క్రిమినల్ చర్యలకు సంబంధించిన అంశాన్ని మాత్రమే పరిశీలిస్తామని, గీతంలోని సాహిత్యంపై లేదా దాని అధికారిక హోదాపై ఎటువంటి తీర్పు ఇవ్వబోమని న్యాయస్థానం వెల్లడించింది.

# అమెరికాకు ఇరాన్ కీలక ఆఫర్.. దిగొచ్చిన చమురు ధరలు

మొదటిపేజీ తరువాయి

అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు.హర్మూజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది.హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హర్మూజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి.

# ఏపీలో రైతుల కేరింతలు.. తెలంగాణలో రైతుల ఆక్రందనలు : హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ విజన్ తో దేశంలో ఎక్కడా లేని విధంగా యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు.యాదాద్రికి జీ10, జీ11 క్వాలిటీ కోల్ కావాలి. కానీ జీ13,జీ14 క్వాలిటీ కోల్ వాడుతున్నారు. బొగ్గు వాడకంలో నాణ్యతా లోపం ఉంది. కొత్తగూడెంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉంటే ఈ రోజు బొగ్గు కొరత ఎందుకు ఏర్పడుతుంది. ఈ నిల్వలు ఎక్కడ అని ప్రశ్నించేందుకు నేను క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళితే పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు.రాష్ట్ర విభజన సందర్భంగా 1600 మెగావాట్ల విద్యుత్ ఎన్.టి.పి.సి ద్వారా ఇస్తామని చెప్పారు. మేము తొలివిడతగా ఎన్టీపీసీ 800 మెగావాట్ల కేంద్రాన్ని స్థాపించేలా చర్యలు తీసుకుని పవర్ తీసుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వద్దు అని ఎందుకు ఖర్చు లేని పనికి ఎందుకు నో చెబుతోంది. మన దగ్గర తయారు అయ్యే సింగరేణి ఉత్పత్తి విద్యుత్ వద్దు అని రాజస్తాన్ ప్రభుత్వంతో పీపీఏ కుదుర్చుకున్నారు. రాజస్తాన్‌కు కరెంటు ఇవ్వాల్సిన అవసరం ఏముంది..? అని ప్రశ్నించారు.ఏపీ సీఎం శ్రీశైలం నీళ్లు కుప్పంకు తీసుకువెళ్లారు..రైతుల పంటలు ఎండబెట్టి ఉసురుబోసుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ ఉత్పత్తిలో 3వ వంతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు హరీశ్ రావు. రైతులకు 7 నుంచి 8 గంటలు కరెంటు ఇవ్వడం లేదు. థర్మల్ పవర్ స్టేషన్ లో 45 రోజులు బొగ్గు నిల్వలు ఉండాలి.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శ్రీశైలం నీళ్లు బేసిన్ కు సంబంధం లేని కుప్పంకు తీసుకువెళ్లారు.రేవంత్ రెడ్డి చేతకానితనాన్ని ఎల్ నినో మీద పెడుతున్నారు. ఏపీ సీఎం శ్రీశైలం నుంచి 700 కిలోమీటర్లు కృష్ణా నదీ జలాలు తీసుకువెళ్తున్నారు. బేసిన్ కాని బేసిన్ కు చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తున్నారు. బేసిన్ లోనే ఉన్న ప్రాజెక్టులకు రేవంత్ రెడ్డి నీళ్లు తీసుకెళ్లడం లేదు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం స్వంత జిల్లా పంటలను ఎండబెడుతున్నారు. ఏపీలో రైతుల కేరింతలు కొడుతుంటే.. తెలంగాణలో రైతుల ఆక్రందనలు వినబడుతున్నాయన్నారు.గులాబీ చొక్కాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పొంగులేటి అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు ఇచ్చామని హరీశ్ రావు గుర్తు చేశారు.. బీఆర్ఎస్ ఒత్తిడి తెస్తే మంత్రులు కర్ణాటక వెళ్తున్నారన్నారు.

# పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే నా సంకల్పం

## కష్టకాలంలో టీడీపీ కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే అరవింద బాబు

(ప్రజా సీమ )

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ సభ్యురాలు షేక్ మహబూనిస కుటుంబానికి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా కింద మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.అదేవిధంగా అత్యవసర వైద్యం పొందుతున్న నరసరావుపేటకు చెందిన షేక్ మస్తాన్ వలికి రూ.2 లక్షల విలువైన ఎల్ఓసీని అందించారు. కష్టకాలంలో పార్టీ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చేనేత సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కొండయ్యకు వినతి

(ప్రజా సీమ )

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ దామర్ల శ్రీకృష్ణ ఆధ్వర్యంలో చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్యను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. చీరాల నియోజకవర్గంలోని వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, చేనేత పెద్దలు, ట్రేడ్ యూనియన్ నాయకులు సహా సుమారు 40 మంది పాల్గొన్నారు.ఈ సందనికి కృషి చేస్తానన్నారు. నేతన్న సేవ పథకానికి అర్హులైన మిగిలిన చేనేత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలో చేనేత కార్మికులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు కనుగొంటామని తెలిపారు.



## నేడు వెలిగొండ నిర్వాసితుల మేజర్ల సర్టిఫికెట్ల పరిశీలన

(ప్రజా సీమ ):



పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల్లోని మేజర్ కుమారులు, కుమార్తెలు ఇప్పటికే సమర్పించిన దరఖాస్తులకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల పరిశీలన రేపు ఉదయం 10 గంటలకు మార్కాపురం మార్కెట్ యార్డులో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు.అర్ధవీడు మండలంలోని రామలింగేశ్వరపురం, కృష్ణాపురం, లక్ష్మీపురం, మార్కాపురం మండలంలోని గొట్టిపడియ, అక్కచెరువు తాండా, పెద్దారవీడు మండలంలోని గుండంచెర్ల, కాటమరాజు తండాలకు చెందిన అర్జీదారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.అర్జీదారులు రేషన్ కార్డు, పాత ఓటరు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, స్టడీ సర్టిఫికెట్లు, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇతర సంబంధిత ఒరిజినల్ పత్రాలను తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఒరిజినల్ పత్రాలను చూపించి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు.

## మార్కాపురం మున్సిపాలిటీ ఓటర్ల తుది జాబితా విడుదల

(ప్రజా సీమ )

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డులకు సంబంధించిన వార్డు వారీ ఓటర్ల జాబితాలను సెప్టెంబర్ 22న ప్రచురించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. మార్కాపురం మున్సిపాలిటీని 40 వార్డులుగా విభజిస్తూ ఇటీవల వార్డు డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయింది. ప్రజల పరిశీలనార్థం వార్డు వారీ ఓటర్ల జాబితాలను రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయం, మండల రెవెన్యూ అధికారి (తహసీల్దార్/ఎంఆర్ఓ) కార్యాలయం, మార్కాపురం మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఓటర్లు తమ పేర్లు, వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. వార్డు వారీ జాబితాల ఆధారంగా తదుపరి ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు పట్టణ స్థానిక సంస్థల్లో ఓటర్ల జాబితాల ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది.




## పర్చూరులో రూ.10.17 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

### 24న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విస్తృత పర్యటన

(ప్రజా సీమ )



పర్చూరు నియోజకవర్గంలో రూ.10.17 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు ఈ నెల 24న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శ్రీకారం చుట్టనున్నారు. రహదారులు, తాగునీరు, వైద్య సదుపాయాలు, సీసీ రోడ్లు, పశువైద్యశాల తదితర పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. ఇసుకద ర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించి, అనంతరం 134 మందికి రూ.66.కి శంకుస్థాపన, మార్టూరు--గన్నవరం రహదారి ప్రారంభోత్సవం నిర్వహిస్తారు.పూనూరులో రూ.3 కోట్లతో నిర్మించిన ఆర్‌అండ్‌బీ రహదారి, ఫిల్టర్‌బెడ్, రెండు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, హోమియోపతి ఆసుపత్రి, సీసీ రోడ్లను ప్రారంభించనున్నారు. పశువైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు జలజీవన్ మిషన్ ద్వారా 600 ఎస్సీ కుటుంబాలకు తాగునీటి వసతి, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల పనులను ప్రారంభించనున్నారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.





### దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి

### రూ.200 కోట్లతో రహదారులు.. రూ.470 కోట్లతో తాగునీటి పనులు

### రూ.225 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ.. రూ.323 కోట్లతో ఉప్పాడకు రక్షణ గోడ రూ.86 కోట్లతో ఆసుపత్రులు, ఆరోగ్య వసతుల అభివృద్ధి

### పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సభలో శ్రీ పవన్ కళ్యాణ్

పిఠాపురం (ప్రజా సీమ )

'మన కూటమి ప్రభుత్వం మరింత బలంగా, సమర్ధవంతంగా ముందుకు సాగాలన్నదే నా కోరిక. నాకు కృతజ్ఞత చాలా ఎక్కువ. కష్టాల్లో ఉన్న మనిషికి అండగా నిలబడటం నా స్వభావం, నా గుణం. ఈ విలువలను ఈ నేల నేర్పింది. ప్రజల అభివృద్ధే మన ప్రధాన లక్ష్యం. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, వాటిని తీర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దాం. వారి ఆశలు, ఆకాంక్షలకు తరువాత ముందుకు తీసుకెళ్దాం. వచ్చే మూడు, నాలుగు నెలల్లో నా క్యాంపు ఆఫీసును పిఠాపురంలో పెట్టడానికి ఏర్పాట్లు చేస్తాం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అన్నారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే నా సంకల్పం. ఆ లక్ష్యంతోనే ఇప్పటికే వివిధ రంగాల్లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. తాజాగా మరో రూ.1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. పిఠాపురాన్ని కేవలం ఒక నియోజకవర్గంగా కాకుండా, అభివృద్ధికి నమూనాగా నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన గెలుపు రాష్ట్ర అభివృద్ధి కే కాకుండా దేశ



అ భి వృ ద్ధి కి పునాదిగా నిలిచిందని చెప్పారు. మంగళవారం పిఠాపురం ఆర్‌ఆర్‌బిహెచ్‌ఆర్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పిఠాపురం నియోజక వర్గంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధిని కళ్లముందు చూస్తున్నాం. వివిధ రంగాల్లో ఎన్నో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్లాం. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పిఠాపురాన్ని దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా, పిఠాపురం భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ ముందుకు సాగుతున్నాం.

**600కు పైగా సీసీ, బీటీ రోడ్లు పూర్తి చేశాం**

అధికారం చేపట్టిన తర్వాత పిఠాపురం నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికే రూ.200 కోట్లకు పైగా నిధులు వెచ్చించి, ఇప్పటికే 600 కు పైగా సీసీ రోడ్స్, బీటీ రోడ్స్ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. ఈ రోజు మరో 202 రహదారులను ప్రారంభించాం. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో దాదాపు రూ.10 కోట్లతో నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ఆధునీకరించి, 97 వేల మందికి తాగునీటి భరోసా కల్పించాం. గ్రామాల్లో జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార నిధులతో దాదాపు రూ.320 కోట్లతో, పట్టణాల్లో అమృత్ 2.0, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ సహకారంతో పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపాలిటీల్లో దాదాపు రూ.140 కోట్లతో తాగునీటి పనులు చేపడుతున్నాం.

**- ఆరోగ్య వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం**

పిఠాపురంతోపాటు పరిసర నియోజకవర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా రూ.34 కోట్లతో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నాం, ఇప్పటికే పనులు 50 శాతానికి పైగా పూర్తయ్యాయి. యు.కొత్తపల్లి, చేబ్రోలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుర్వేద డిస్పెన్సరీ ఏర్పాటు చేశాం. రూ.7 కోట్లతో 26 కొత్త ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఆరు గ్రామ ఆరోగ్య కేంద్రాలను పిఠాపురం ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (పాడా) నిధులతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అలాగే రూ.45 కోట్లతో కాకినాడ జీజీహెచ్ లో ఆంకాలజీ బ్లాక్ , అధునాతన లీనియర్ యాక్సిలరేటర్ పరికరం, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలు ఏర్పాటు చేస్తున్నాం.

**రూ. 225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ**

పిఠాపురం ఆధ్యాత్మిక వైభవాన్ని పెంచేందుకు రూ.34 కోట్లతో ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులు చేపట్టాం. తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయశాఖ సహకారంతో 48 భజన మందిరాలు నిర్మిస్తున్నాం. రూ.2 కోట్లతో శ్రీ కుంతీమాధవస్వామి ఆలయ కోనేరు పునరుద్ధరిస్తున్నాం. పక్కనే ఉన్న రథాలపేటలో మారెమ్మ గుడిని పునర్నిర్మించి, ఖాళీ ప్రదేశాన్ని సుందరవనంగా అభివృద్ధి చేస్తున్నాం. గత పర్యటనలో పిఠాపురం పట్టణంలో మురుగు, చెత్త సమస్యను చూశాను. రూ.225 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోజుకు 72 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, 40 టన్నుల తడి చెత్త శుద్ధి ప్లాంట్ ను, 5 చోట్ల పబ్లిక్ టాయిలెట్స్ బ్లాక్స్ ఏర్పాటు చేస్తున్నాం. మొగలి సూర్యుడి చెరువు అభివృద్ధి పనులు ప్రారంభించాం. కాలుష్య నియంత్రణ మండలి నిధులతో బేలింగ్ మెషిన్ కాంపాక్టర్ అందుబాటులోకి తెచ్చాం.

**రూ.323 కోట్లతో ఉప్పాడ తీరానికి రక్షణ కవచం**

గతంలో పిఠాపురంలోకి అడుగుపెట్టగానే కనిపించిన డంపింగ్ యార్డ్ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపాం. పాదగయ క్షేత్రానికి సమీపంలో ఉన్న ఆ ప్రాంతంలో రూ.1.83 కోట్లతో సుందరమైన నగరవనాన్ని అభివృద్ధి చేశాం. అలాగే రూ.6 కోట్లతో 11 గ్రామీణ చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. ఉప్పాడ తీర ప్రాంత ప్రజలను ఎన్నాళ్ళుగానో వేధిస్తున్న సముద్రపు కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ముందుకు వెళ్తున్నాం. రూ.323 కోట్లతో రక్షణ గోడ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు సాధించాం. దీనికి సంబంధించిన డిజైన్, సర్వేను ఐఐటీ మద్రాస్ పూర్తి చేసింది, ఇక నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తున్నాం.

కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా గారితో పలుదఫాలుగా మాట్లాడి అసాధ్యం అనుకున్న ఈ పనిని సుసాధ్యం చేయగలిగాం. ఈ ప్రయత్నానికి జనసేన పార్టీ చేసిన త్యాగాలు, సంపాదించుకున్న విశ్వసనీయత, గుడ్‌విల్ కూడా కీలకంగా నిలిచాయి. పిఠాపురం ప్రజలు అందించిన ఘన విజయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బలాన్ని అందించడమే కాకుండా, ఉప్పాడ తీర ప్రాంత ప్రజల చిరకాల సమస్య అయిన రక్షణ గోడ నిర్మాణానికి కూడా మార్గం సుగమం చేసింది

**రూ. 118 కోట్లతో ఆర్ఓబీకి ఆమోదం**

మన పిఠాపురం నడిబొడ్డున పీఎం గతి శక్తి పథకం కింద రూ.118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించేందుకు ఆమోదం లభించింది. అలాగే దాదాపు రూ. 100 కోట్లతో ఆయుష్ మెడికల్ కాలేజ్, సాస్కి నిధులతో రూ.100 కోట్లతో రోడ్ల అభివృద్ధి, అమృత్ భారత్ పథకం కింద రూ.37 కోట్లతో పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నాం. అలాగే పాడా నిధులతో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ద్వారా రూ.20 కోట్లతో ఆధునిక బస్సు స్టాండ్, రూ.3 కోట్లతో 4 స్మార్ట్ కిచెన్లు, చేపల మార్కెట్, సిసి డ్రైన్లు, పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, పంచాయతీ భవనాలు, ఉప్పాడ చేనేత కమ్యూనిటీ హాళ్లు , అంగన్‌వాడీ కేంద్రాలు వంటి పనులను కూడా త్వరగా పూర్తి చేస్తున్నాం.

**రూ.4 కోట్లతో ఆర్ఆర్‌బిహెచ్‌ఆర్ కళాశాల అభివృద్ధి**

ఆర్ఆర్‌బిహెచ్‌ఆర్ కళాశాలకు చెందిన విద్యార్థుల కోరిక మేరకు, ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించి, సుమారు రూ. 4 కోట్లతో కొత్త భవనాలు, కాంపౌండ్ వాల్స్, అదనపు తరగతి గదులు, ప్లే గ్రౌండ్ లెవెలింగ్ పనులు చేపట్టబోతున్నాం. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, గౌరవ హోంమంత్రి శ్రీ అమిత్ షా గారికి, గౌరవ రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారికి, గౌరవ గ్రామీణాభివృద్ధి మంత్రివర్యులు శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారికి, గౌరవ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ జె.పి. నడ్డా గారికి, అలాగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పిఠాపురం అభివృద్ధి ప్రతి అడుగులో కనిపించాలి, ప్రతి కుటుంబం ముందుకు సాగాలి, మన పిల్లల భవిష్యత్తుకు పిఠాపురం ఒక బలమైన పునాదిగా నిలవాలి. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి అందిస్తూ, పిఠాపురాన్ని మరింత గొప్పగా, మరింత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దే వరకు నా ప్రయాణం ఆగదు" అన్నారు.

## ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక

### దామచర్ల ఆంజనేయులు సేవలు చిరస్మరణీయం: మంత్రి డోలా

(ప్రజా సీమ )

ఎన్టీఆర్ మూడక్షరా పేరు కాదని, తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళ వారం కొండపి మండలం పెదకండ్లకుంటలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను మంత్రులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రజాప్రతినిధులు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా వంటి సంక్షేమ నిర్ణయాలతో ఎన్టీఆర్ పాలనలో చెరగని ముద్ర వేశారని తెలిపారు. తెలుగుజాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ కీర్తి అజరామరంగా నిలుస్తుందన్నారు. దామచర్ల ఆంజనేయులు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి విశేష సేవలు అందించారని, రోడ్లు, వంతెనల నిర్మాణంతో ప్రజల రవాణా సమస్యలకు పరిష్కారం చూపారని కొనియా డారు. ఆయన సేవలు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయా యని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి నీటిని అందించామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు




చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు.

# నూతన సీఐలను కలిసిన మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె వన్‌టౌన్ సిఐగా మోహన్ కుమార్,తాలూకా సిఐగా మహమ్మద్ రఫీలు సోమవారం బాధ్యతలు స్వీకరించిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో మంగళవారం మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు నూతన సిఐలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణకు పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమన్నారు.పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు నడుచుకుని పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచేలా విధులు నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు.సమాజ శ్రేయస్సుకు పోలీస్ శాఖ,మీడియా సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావడానికి మీడియా క్రియాశీలకు పాత్ర పోషించాలని సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తమను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయ ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రజాసేవలో చెరగని ముద్ర.. నాయకత్వంలో విశిష్ట ప్రస్థానం

- జడ్పీటీసిగా రెండు పర్యాయాలు, మండల అధ్యక్షుడిగా, సర్పంచ్ గా తనదైన శైలిలో చెరగని ముద్ర
- జడ్పీటిసి పదవి కాలం విజయవంతంగా ముగుస్తున్న సందర్భంగా అభినందనలు
- వేంపల్లె మండల అభివృద్ధి ప్రధాతగా పేరు పొందిన నేత మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

ప్రజా సేవలో చెరగని ముద్ర వేసుకుని.. తన నాయకత్వంలో విశిష్ట ప్రస్థానం సంపాదించి.. వేంపల్లె మండల అభివృద్ధి ప్రధాతగా పేరు పొందిన నేత మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి. కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గం, వేంపల్లె మండల పరిధిలోని గిడ్డంగివారిపల్లి గ్రామానికి చెందిన మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, ప్రజాసేవను తన జీవిత ధ్యేయంగా భావించి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో రెండు పర్యాయాలుగా జడ్పీటిసి సభ్యునిగా, మండల అధ్యక్షునిగా, గిడ్డంగివారిపల్లి గ్రామ సర్పంచ్ గా, పార్టీ మండల ఇంచార్జిగా వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. వైఎస్ఆర్ కుటుంబం పట్ల విధేయత, మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ల నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం తనవంతు కృషి చేశారు. వేంపల్లె మండల అభివృద్ధిలో భాగంగా ఆధునాతనమైన జిల్లా పరిషత్ బాలుర, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం, ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల, వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, ఆర్టీసీ బస్టాండ్, అగ్నిమాపక కేంద్రం, రోడ్డు విస్తరణ పనులు, రోడ్డు భవనాల అతిథి గృహం, రైతు బజార్, బీసి హాస్టళ్, ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాలకు ఆధునీకరణ తదితర విశేష అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు అణుగుణంగా డిప్లమా, ట్రిపుల్ ఐటీకి సంబంధించిన ఉన్నత విద్యా కార్యక్రమాలకు తనదైన శైలిలో అభివృద్ధికి కృషి చేశారు. పదవులు తాత్కాలికమైన.. ప్రజల కోసం చేసిన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయి. అలాంటి ప్రజాసేవ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్ లో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టి వేంపల్లె మండలానికి, జిల్లాకు,



రాష్ట్రానికి మరింత సేవ చేసే అవకాశం కలగాలని మనస్ఫూర్తిగా కొరుకుంటున్నాను. శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ జడ్పీటిసి మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుతూ..

– బుక్కె రమేష్ నాయక్(ఎం.టెక్)
సంయుక్త కార్యదర్శి,
ఆల్ ఇండియా బంజార సేవా సంఘం,
విజయవాడ.

# మనసున్న మహారాజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ మోహన్ రెడ్డి

## సింగల్ విండో చైర్మన్ దశరధ రామా నాయుడు

సిద్ధవటం (ప్రజా సీమ)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిరస్థాయిగా నిరుపేదల కుటుంబాలలో నిలిచిపోతారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు, శనివారం మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగల్ విండో ప్రెసిడెంట్ , దారపునేని దశరథ రామానాయుడు( దశ ) వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు,అదనపు పెన్షన్ పెంపుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర బడ్జెట్ లోటులో ఉన్న 70 ఏళ్ల పైబడిన వారికి పింఛన్ 7% నుంచి 10% పెంపు, 75 ఏళ్లు పైబడిన వారికి అదనపు పింఛన్ 12% నుండి 15% పెంపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వచ్చే ఏడాది జనవరి నుండి పెరిగిన పెన్షన్ అమల్లోకి రాబోతుందని, వారు తెలిపారు సంక్షేమ పథకాలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నాయని, రాష్ట్ర రాజధాని అమరావతి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఏపీ రాష్ట్రానికి రాజధానిగా అమరావతి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు ఇతర రాష్ట్రాల కు చెందిన ప్రముఖులు ఏపీ రాష్ట్ర వైపు చూస్తున్నారు వారు అన్నారు



# జపాన్ దేశంలో ఉపాధి,ఉద్యోగావకాశాలు పుష్కలం

## - మిట్స్ యూనివర్సిటీలో అవగాహన సదస్సు





మదనపల్లె (ప్రజా సీమ) :

సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగం మరియు మిట్స్ ఇండస్ట్రీ రిలేషన్స్ సెల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు జపాన్‌లో కెరీర్ అవకాశాలు సంస్కృతి,సంప్రదాయాలు మరియు భాష అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జపాన్‌కు చెందిన గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్ ,మోజాయిక్ ఇన్నోవేషన్ సెంటర్,బెంగళూరు సీఈఓ మరియు వ్యవస్థాపకుడు హిరోయుకి ఇషిద పాల్గొని విద్యార్థులకు జపాన్‌లో ఉన్నత విద్య,ఉద్యోగాలు,ఇంటర్న్‌షిప్‌లు మరియు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ కెరీర్‌ను ముందుగానే ప్రణాళిక చేసుకుని,సాంకేతిక నైపుణ్యాలతోపాటు క్రమశిక్షణ,నమయంపాలన,పరిశుభ్రత,బాధ్యతాయుతమైన పని సంస్కృతి వంటి లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు.రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం జపాన్ దేశం క్రమశిక్షణ,సాంకేతికత మరియు ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ ప్రపంచ ఆర్థికశక్తిగా ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు.జపాన్‌లో వివిధ రంగాల్లో అంతర్జాతీయ విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,ముఖ్యంగా జపనీస్ భాషపై ప్రావీణ్యం సాధించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మరియు కెరీర్ అభివృద్ధికి మరింత అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులకు జపాన్ సంస్కృతి, సంప్రదాయాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు సంప్రదాయ కటానా టెక్నిక్స్ ప్రదర్శనతో పాటు కిమోనో ధరించే విధానాన్ని కూడా ప్రత్యక్షంగా ప్రదర్శించారు.అనంతరం జపనీస్ భాషా బోధకురాలు మోహనా దాస్ మాట్లాడుతూ జపనీస్ భాషలో ప్రావీణ్యాన్ని అంచనా వేసే పరీక్షకు సంబంధించిన వివిధ స్థాయులు,వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి ,కేవలం ధృవపత్రాల సాధనకే పరిమితం కాకుండా రోజువారీ సంభాషణల్లో జపనీస్ భాషను సమర్థవంతంగా ఉపయోగించే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమంలో మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ మిట్స్‌లో జపనీస్ భాషా శిక్షణకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోందని,విద్యార్థులు జపాన్‌లో ఇంటర్న్‌షిప్‌లు మరియు అంతర్జాతీయ అవకాశాలను పొందేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ ,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ ,ప్రొఫెసర్ పి.ఎం బాలాజీ, అసిస్టెంట్ డైరెక్టర్ – ఇండస్ట్రీ రిలేషన్స్,యు. విజయలక్ష్మి, అసోసియేట్ డైరెక్టర్ – ఇంటర్నేషనల్ రిలేషన్స్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.భాస్కరన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా పులి శ్రీనివాసులు

- ఉత్తర్వులు జారీ చేసిన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి
- బహుజనుల అభ్యున్నతికి కృషి చేస్తానని వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :



మదనపల్లె డివిజన్ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా పులి శ్రీనివాసులు నియమితులయ్యారు.నూతన కమిటీ నియామకపు ఉత్తర్వులను మంగళవారం మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జారీ చేశారు.ఎస్టీ అత్యాచారాల నివారణ చట్టం 1989 ప్రకారం ఈ కమిటీ పనిచేస్తుందని ఈ కమిటీ చైర్మనుగా చల్లా కళ్యాణి కమిటీ మెంబర్లుగా మదనపల్లి సభ్యులు,డి.ఎస్.పి,ఎంపీడీవో,ఎంఆర్ఓ,పులి శ్రీనివాసులు ,ఎంపీపీ రెడ్డెమ్మ,మనోహర్,నిరీష, సుబ్రహ్మణ్యంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లి డివిజన్ పరిధిలోని మదనపల్లి,తంబళ్లపల్లి,పుంగనూరు నియోజకవర్గాలలోని 11 మండలాలు మదనపల్లి,నిమ్మనపల్లి,రామసముద్రం,తంబళ్లపల్లి,బి.కొత్తకోట,కురబలకోట,పిటిఎం,మొలకలచెరువు,పెద్దమండ్యం,పుంగనూరు,చౌడేపల్లి,మండల పరిధిలో ఎస్సీ,ఎస్టీ బహుజనులపై జరుగుతున్న దాడులను మరియు గురుకుల పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని వెల్లడించారు.తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# క్రీడా ఉపాధ్యాయుల పై దాడులు తగదు

## మండల టి.డి.పి అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు

## ఇలాంటి ఘటనలు క్రీడాకారుల మనో ధైర్యాన్ని దెబ్బ తీస్తాయి

పుల్లంపేట,( ప్రజా సీమ)



కష్టపడ్డ క్రీడాకారుల సర్టిఫికెట్స్ నకిలీ అనడం సరికాదు అని పుల్లంపేట మండల టిడిపి అధ్యక్షులు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ క్రీడలు,క్రీడాకారులు రాజకీయాలకు అతీతం అని రాజకీయ క్రీడల్లో భాగంగా క్రీడాకారులను, క్రీడల వల్ల ఉద్యోగాలు పొందిన క్రీడా ఉపాధ్యాయులకు లాగొద్దని, వారిపై అనుచిత వ్యాఖ్యలు, దాడులు చేయడం పద్ధతి కాదనిసోమవారం విజయవాడ శాప్ కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణులు క్రీడా ఉపాధ్యాయులపై వ్యవహరించిన తీరు పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు, క్రీడాకారులకు రాజకీయాలతో పనిలేదని, ఎంతోమంది క్రీడాకారులు వైసీపీ పాలనలో కూడా సర్టిఫికెట్లు పొంది ఉన్నారని, నేడు ఆ సర్టిఫికెట్లు కూడా నకిలీవని చెబుతూ క్రీడాకారులను అవమానపరిచేలా, క్రీడల వల్ల ఉద్యోగాలు పొందిన వారిని అవమానిస్తూ మాట్లాడడం సరికాదని, తప్పు జరిగి ఉంటే వాటిపై న్యాయపరంగా పోరాడే అవకాశం ఉందని, అలా కాకుండా క్రీడా ఉపాధ్యాయులపై భౌతిక దాడులు దిగడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, వారు పని చేసే పాఠశాలల వద్ద వారికి ఇబ్బందులు కలిగించడం మంచి పద్ధతి కాదని, ఇలా వ్యవహరించడం వలన భవిష్యత్తులో క్రీడాకారులు క్రీడలు ఆడాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని, క్రీడలను, క్రీడాకారులను, క్రీడల వల్ల ఉద్యోగాలు పొందే వారి మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం రాజకీయ పార్టీలకు తగదనిక్రీడాకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు అని ఏళ్ల తరబడి మైదానంలో చెమటోడ్చి, కఠిన శ్రమతో పతకాలు సాధించి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు లోబడి న్యాయబద్ధంగా ఉద్యోగాలు సాధించిన క్రీడాకారుల పై రాజకీయ పార్టీల నాయకులు, వారి అనుచరులు దాడులు చేయడం దుర్మార్గం అని,సమాజంగౌరవించేఉపాధ్యాయ వృత్తికి ఎంపికైన వారిపై నీచపు వ్యాఖ్యలు చేయడం, అసభ్యకర పదజాలంతో దూషించడం నాగరిక సమాజం తలదించుకునే చర్య అని, విధి నిర్వహణకు సిద్ధమవుతున్న ప్రభుత్వ ఉద్యోగులపై, భావి భారత పౌరులను తీర్చిదిద్దే స్పోర్ట్స్ టీచర్లపై జరిగిన ఈ భౌతిక దాడులను, అనుచిత ప్రవర్తనను సమాజంలోని అన్ని వర్గాలు ముక్తకంఠంతో ఖండించాలనీ, దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలనీ,క్రీడాకారుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే భవిష్యత్తు లో క్రీడాకారులు ఇబ్బందులు పడతారని, బాధితులకు క్రీడా లోకం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు.

ప్రజాసీమ

# ఆటోమోటివ్ వర్క్‌షాప్‌లు, సచివాలయాన్ని సందర్శించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు







**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా ప్రిన్సిపల్ లీలా శ్రీహరి పర్యవేక్షణ లో శిక్షణ ఉపాధ్యాయులు గంగా చైతన్య, తేజ ఆధ్వర్యంలో పుల్లంపేటలోని వివిధ మోటార్ వాహనాల మెకానిక్ వర్క్‌షాప్‌లు మరియు గ్రామ సచివాలయానికి పారిశ్రామిక సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటోమోటివ్ వర్క్‌షాప్‌లలో వాహనాల రిసెప్షన్ విధానం, ఇంజిన్ సర్వీసింగ్, బ్రేక్ వ్యవస్థ, టైర్ల నిర్వహణ, బ్యాటరీ, ఎలక్ట్రికల్ భాగాల తనిఖీ, డయాగ్నస్టిక్ స్కానర్ వినియోగం, వీల్ అలైన్‌మెంట్, వీల్ బ్యాలెన్సింగ్, స్పేర్ పార్ట్స్ మరమ్మతుల ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రాయోగిక అవగాహన పొందారు. అనంతరం పుల్లంపేట గ్రామ సచివాలయాన్ని సందర్శించిన విద్యార్థులు అక్కడ ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానం, సచివాలయాల పనితీరు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రభుత్వ పథకాల అమలు విధానం, ప్రజలకు అందుతున్న సేవలపై విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ ఇండస్ట్రియల్ విజిట్ ద్వారా ఆటోమోటివ్ రంగంతో పాటు ప్రభుత్వ సేవల నిర్వహణపై కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం లభించిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలి: జూపూడి ప్రభాకర్‌రావు

**శాప్ కార్యాలయం వద్ద దాడులకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలి**

**ప్రశ్నించిన వారిపై దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్య**

**(ప్రజా సీమ)**

డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, అభ్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీఎస్సీ అవకతవకలపై గత కొంతకాలంగా తమ పార్టీ ప్రశ్నిస్తోందని, ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన స్థానంలో దాడులకు దిగుతోందని ఆరోపించారు. శాప్ కార్యాలయం వద్ద ఆందోళనకు వచ్చిన దివ్యాంగులపై దాడులు జరిగాయని, వారి చేతికర్రలు లాక్కున్నారని ఆయన పేర్కొన్నారు. సీబీఐ దర్యాప్తు చేయాలి డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని జూపూడి డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరారు. ప్రభుత్వం నియామక ప్రక్రియ సక్రమంగా జరిగిందని భావిస్తే సీబీఐ దర్యాప్తుకు ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. దాడులతో ఉద్యమాన్ని ఆపలేరు డీఎస్సీలో ఎంపికైన టీచర్లను తమ పార్టీకి వ్యతిరేకంగా ఆందోళనలకు ప్రోత్సహిస్తున్నారని జూపూడి ఆరోపించారు. అయితే ఇలాంటి చర్యలకు వైఎస్సార్‌సీపీ భయపడబోదని, డీఎస్సీ అవకతవకలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దాడులపై కూడా దర్యాప్తు కోరుతామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, ప్రతిపక్షం ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో భాగమని జూపూడి పేర్కొన్నారు. డీఎస్సీ వ్యవహారంపై చంద్రబాబు, లోకేష్‌లు స్వయంగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఎస్సీపై సీబీఐ దర్యాప్తు, లోకేష్ రాజీనామా జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని జూపూడి ప్రభాకర్‌రావు తెలిపారు.





# పర్యాటక క్షేత్రంగా చందవరం బౌద్ధ స్తూపం

**అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేస్తాం: కలెక్టర్ రాజాబాబు**

**దొనకొండ, సెప్టెంబర్ 22 ప్రజాసాక్షి :**

చందవరం బౌద్ధ స్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే ప్రముఖ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. మంగళవారం రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జున, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మితో కలిసి చందవరం బౌద్ధ స్తూపాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన బౌద్ధ స్తూపాల్లో చందవరం స్తూపం ఒకటన్నారు. చారిత్రక వైభవాన్ని పరిరక్షిస్తూ భావితరాలకు అందించేలా చర్యలు చేపడతామన్నారు. స్తూపంలోని శిల్పాలను భద్రపరచడంతో పాటు పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేసి విదేశీ పర్యాటకులను సైతం ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి కోసం డీపీఆర్ రూపొందించే కన్సల్టెంట్ సంస్థను కూడా తీసుకువచ్చినట్లు వెల్లడించారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ.. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దం నుంచి క్రీస్తుశకం రెండో శతాబ్దం మధ్య చందవరం ప్రాంతం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించిన సుమారు 150 బౌద్ధ స్తూపాల్లో చందవరం స్తూపం పెద్దదని తెలిపారు. గుండ్లకమ్మ నది సమీపంలో, పురాతన వాణిజ్య మార్గానికి ఆనుకుని ఉండటం దీని ప్రాధాన్యతను మరింత పెంచిందన్నారు. చందవరం, సమీపంలోని త్రిపురాంతకం ఆలయాన్ని కలిపి పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ చందవరం చారిత్రక విశిష్టతను కాపాడుతూ పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్న కలెక్టర్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ జరీనా బేగం, పర్యాటక శాఖ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జయదేవ్, ఆర్డీఓ విజయ జ్యోతి కుమారి, డీపీఓ అనుపమ, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# కార్యకర్తలకు అండగా ఉంటా.. ఐక్యంగా పనిచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**- ప్రజల నమ్మకమే పార్టీకి అసలైన బలం**

**-- ప్రతి వార్డులో ప్రజా సమస్యలపై పోరాడాలి**

**(ప్రజా సీమ)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమాయత్తం కావాలని పార్టీ పీఏసీ సభ్యుడు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో వినుకొండ పట్టణ వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, స్థానిక ఎన్నికలకు సన్నద్ధత, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ప్రజలకు చేసిన మేలే మన బలం బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. తన హయాంలో వినుకొండ పట్టణ ప్రజల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలకు చేసిన మేలే పార్టీకి నిజమైన బలమని అన్నారు. ప్రజలకు చేసిన మేలును ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ఆ నమ్మకంతో ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాడాలి ప్రతి వార్డులో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక కష్టకాలంలో తనను నమ్మి తన వెంట నడుస్తున్న కార్యకర్తల కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోనని బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటానని తెలిపారు. ఐక్యతతో పార్టీని బలోపేతం చేయాలి పార్టీలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డులో పార్టీ కార్యక్రమాలను మరింత చురుగ్గా నిర్వహించాలని సూచించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను బొల్లా బ్రహ్మనాయుడు అందజేశారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు బాసులింగారెడ్డి అతిథిగా హాజరయ్యారు. పట్టణానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## ఎస్ఎస్‌సీ ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి జిల్లాలో పుల్లంపేటను ముందంజలో నిలపాలి:

**డిప్యూటీ డిఇఓ ఇందిరా దేవి**

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లాలోని పుల్లంపేట మండలంలో తిరుపతి డివిజనల్ విద్యాశాఖ అధికారి శ్రీమతి ఇందిరా దేవి పాఠశాలలను తనిఖీ చేశారు. మండలంలోని శ్రీ బి.పి. శేషయ్య సంస్కృత ఉన్నత పాఠశాల మరియు శ్రీ బహూత్తమ విద్యాదాన సభ హైస్కూల్లను సందర్శించి విద్యా బోధన, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2025--26 ఎస్ఎస్‌సీ ఫలితాలను సమీక్షించిన ఆమె, ప్రస్తుతం అమలు చేస్తున్న మిషన్ మార్చ్--2027 కార్యక్రమంపై ఉపాధ్యాయులతో చర్చించారు. 2027 మార్చిలో నిర్వహించే ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ చేపట్టాలని, పుల్లంపేట మండలాన్ని జిల్లాలో ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## సంకల్ప సిద్ధి యాగంలో పాల్గొన్న బిజెపి నాయకులు!

**పుంగనూరు ప్రజాసీమ :**

భావితరాలు గర్వపడేలా భారతదేశం స్వర్ణతో ముఖాభివృద్ధి జరగాలని భావిస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్షేమాన్ని కోరుతూ తొమ్మిది రోజులు పాటు సంకల్ప సిద్ధి మహాయాగము పుత్తూరులోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజ్ నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్నది . ఈ కార్యక్రమంలో మంగళవారం పుంగనూరు పట్టణాధ్యక్షులు జగదీష్ రాజు, సదుం మండలాధ్యక్షుడు శ్రీనివాసులు సీనియర్ నాయకులు టీవీఎస్ ప్రసాద్, పెద్దమట్టం బాబు, చంద్రశేఖర్ రాజు, ఉమాశంకర్, రమేష్, నారాయణరాజు ,దిలీప్ పాల్గొన్నారు



## సమర్ధవంతమైన పోలీస్ అధికారి సీఐ మోహన్ కుమార్

**- శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ ప్రశంసలు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సీఐ మోహన్ కుమార్ సమర్ధవంతమైన పోలీస్ అధికారి అని శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత చల్లా అజయ్ కుమార్ పేర్కొన్నారు. మదనపల్లి వన్ టౌన్ సిఐగా సోమవారం మోహన్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం వివిఎస్ఆర్ గ్రాండ్స్ అధినేత సుధాకర్ రెడ్డితోపాటు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో మదనపల్లిలో విధులు నిర్వహించిన మళ్లీ ఇక్కడికే బదిలీపై రావడం శుభపరిణామమన్నారు. వన్ టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆయన చొరవ చూపుతారని స్పష్టం చేశారు. అనంతరం సిఐ మోహన్ కుమార్ మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకి దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని సూచించారు. డ్రగ్స్,గంజా యి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాల నియంత్రణకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఉపాధ్యాయులపై వైకాపా నేతల దాడి గర్హనీయం

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:



స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై వైకాపా నేతల దాడి గర్హనీయమని, వైకాపా ఒక అరాచక పార్టీ అని, టిడిపి కూటమి ప్రభుత్వం అసమర్థత ప్రభుత్వమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి నిప్పులు చెరిగారు. 2026, సెప్టెంబర్ 21న విజయవాడలో శాప్ కార్యాలయం వద్ద రెండున్నర గంటల పాటు స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు, వైకాపా శ్రేణుల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకోవడం దురదృష్టకరం, సిగ్గుచేటన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వ అసమర్థత, చేతగాని తనం స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతి, అహింస మార్గంలో నిరసన కార్యక్రమాలు చేపట్టవచ్చని, కోర్టులను ఆశ్రయించ వచ్చన్నారు. డిఎస్సి నియామకం జరిగిపోయి సంవత్సరం తర్వాత వైకాపా నేతలు హింసాత్మక పద్ధతుల్లో కార్యక్రమాలు చేపట్టడం అత్యంత గర్హనీయం అన్నారు. ఓ వైపు ఎల్ నినో ప్రభావంతో కరువు విలయ తాండవం చేస్తోందని, తాగునీరు, సాగునీరు అందక సతమతం అవుతున్నారని వెల్లడించారు. బియ్యం, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజల్, ఎరువుల ధరలు ఆకాశం అంటుతున్నాయని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఇరుపార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం శోచనీయం అన్నారు. ఆ రెండు పార్టీలు రాష్ట్రానికి రాహుకేతువులుగా దాపురించాయని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను ఓడించి ప్రజలు బుద్ధి చెప్పాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# జెసిపి పూజా , కార్మికులకు పనిమట్టు పంపిణీ, వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్!

పుంగనూరు ప్రజాసీమ !

పట్టణంలోని మున్సిపాలిటీ లో కొత్తగా కొనుగోలు చేసిన జెసిపి పూజా కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మధుసూదన్ నాయుడు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీలోని కార్మికులకు పనిమట్టు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను ఓర్పుగా విని వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేసి పని మట్టను పంపిణీ చేశారు. పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రాయల్ సోమల సురేష్, శ్రీనివాసులు, దేశాధి ప్రకాష్, సుబ్రహ్మణ్యం రాజు, బండ్లపల్లి బ్రదర్స్, సుహేల్ భాష, ఇబ్రహీం, మోహన్ నాయుడు, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# డైనమిక్ పోలీస్ ఆఫీసర్ సిఐ మహమ్మద్ రఫీ

## - టిడిపి యువనేత బీదం గురునాథ్ యాదవ్ ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లి తాలూకా సిఐగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రఫీని పొన్నేటిపాళ్యం పంచాయతీ,చిప్పిలికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బీదం గురునాథ్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా సిఐకి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ సీఐ మహమ్మద్ రఫీ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ అని,నేరస్తులను చాకచక్యంగా పట్టుకోవడంలో ఆయన దిట్టని కొనియాడారు.ఇటువంటి అధికారుల వల్ల మదనపల్లిలో ప్రశాంత వాతావరణం నెలకొంటోందన్నారు.తాలూకా పరిధిలోని కేసులకు సత్వర పరిష్కారం అందించి ప్రజల మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం సిఐ రఫీ మాట్లాడుతూ పోలీస్ శాఖకు రాజకీయ నాయకుల సహాయ,సహకారాలు ఎంతో ముఖ్యమన్నారు.గంజాయి,మాదక ద్రవ్యాలు సమాజానికి ప్రమాదకరమని దీనిపై యువతకి అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు పాటిస్తూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో తాలూకా పరిధిలో నేరాల నియంత్రణకు కృషి చేస్తామని,అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన బీదం గురునాథ్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.




# ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా రక్తదాన శిబిరం

## - ఉత్సాహంగా పాల్గొన్న అధ్యాపకులు,విద్యార్థులు

మదనపల్లె (ప్రజా సీమ) :

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లెలో ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మదనపల్లె,జిల్లా ఆసుపత్రి మదనపల్లె సహకారంతో మంగళవారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో కళాశాల విద్యార్థులు,అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని మొత్తం 105 యూనిట్ల రక్తాదానం చేశారు.రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడవచ్చని,ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా భావించాలని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం,సామాజిక బాధ్యత మరియు మానవతా విలువలను పెంపొందిం చడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో కీలకమన్నారు. రక్తదాన శిబిరంలో విద్యార్థులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతను చాటడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు,హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి,అధ్యాపకులు కె.ఈశ్వర రెడ్డి,గోపాల్ రావు తదితర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో




సహకరించారు.కళాశాల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు గంగారపు గౌతమ్ రెడ్డి,మహేష్,డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,జిల్లా ఆసుపత్రి మదనపల్లె వైద్య సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,అధ్యాపకులు,సిబ్బంది మరియు విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.

# జిల్లాలో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి మహర్దశ

## - రూ.94 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రభుత్వ ఆమోదం

## - మదనపల్లెలో రూ.27 కోట్ల హెచ్ఏఎం అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణ ప్రాంతాల్లో ఆధునిక మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఇందులో భాగంగా జిల్లాలోని 4 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో మొత్తం రూ.94 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ లో వివిధ మౌలిక వసతుల అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ లో తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 106 నియోజకవర్గాల్లోని 123 మున్సిపాలిటీలలో ఒకేసారి రూ.11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కుప్పం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ గా శంకుస్థాపన చేసి పట్టణాల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో రోడ్లు,సెంట్రల్ మీడియన్లు,పార్కులు,వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ నిధులను ఖర్చు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.స్థానిక ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వర్చువల్ గా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, రాయచోటి,బి .కొత్తకోట,పుంగనూరు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో మొత్తం రూ.94 కోట్ల విలువైన పనులకు ప్రభుత్వ ఆమోదం లభించిందన్నారు. ఇందులో మదనపల్లె మున్సిపాలిటీకి రూ.27 కోట్లు, రాయచోటికి రూ.35 కోట్లు,బి.కొత్తకోటకు రూ.12 కోట్లు,పుంగనూరుకు రూ.20 కోట్లు కేటాయి ంచడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలోని నాలుగు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులు పట్టణాల రూపు రేఖలను మార్చడంతోపాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు.జిల్లా కేంద్రంగా మదనపల్లె ఏర్పడిన అనంతరం పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ,ప్రజల నుంచి జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన వివిధ విజ్ఞప్తులను ప్రభుత్వానికి నివేదించామని,వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.జిల్లా కేంద్రానికి అవసరమైన ముఖ్య మైన రహదారులు, డ్రైనేజీలు,పార్కులు,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధులను వినియోగిస్తున్నామని ప్రకటించారు.ఇందులో భాగంగా మదనపల్లె పట్టణంలోని సీటీఎం రోడ్డు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ,ఇప్పటికే వెట్‌మిక్స్ పనులు పూర్తయ్యాయని,తుది దశలో బీటీ రోడ్డు పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు.మరో పదిరోజుల్లో ఈ పనులు కూడా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.సీటీఎం రోడ్డును డబుల్ లేన్‌గా అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ కేంద్రంలో మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటు లోకి వస్తుందని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు విజ్ఞప్తి మేరకు ఉపాధి హామీ పథకం కింద మదనపల్లె చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సుమారు రూ.8 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.అలాగే జిల్లా మినరల్ ఫౌండేషన్ ద్వారా మదనపల్లె జిల్లాకేంద్ర అభివృద్ధికి గత నెలలో సుమారు రూ.10 నుంచి రూ.20 కోట్ల వరకు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు.పట్టణాభివృద్ధి లో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద సుమారు రూ.27 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద ఇప్పటికే సుమారు రూ.35 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని చెప్పారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద తడి,పొడి వ్యర్థాలను వేరుచేసి సక్రమంగా నిర్వ హించేందుకు అవసరమైన ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణానికి సుమారు రూ.5 కోట్ల నిధులు మంజూరు కాగా,పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహ కారంతో అమలవుతున్న అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు సుమారు రూ.56 కోట్ల ప్రతిపాదనలు అనుమతి దశలో ఉన్నాయని వివరించారు.పట్టణాన్ని పరి శుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం సిబ్బంది నిరంతరం కష్టపడుతున్నప్పటికీ,ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తించి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు షాజహాన్ బాషా కుమారుడు మహమ్మద్ జునైద్ అక్బరీ,మదనపల్లి మునిసిపల్ కమీషనర్ ప్రమీల,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ విద్యాసాగర్,వెంకటేశ్వర స్వామి దేవాలయ ఛైర్మన్ నవీన్ చౌదరి,నాయకులు రాజన్న,ఎస్.రెడ్డి షంషీర్,రాగినేని రఘుపతి నాయుడు,శ్రీరామ సహదేవ నాయుడు, మోడెం సిద్ధప్ప,నీలకంఠ, సంబంధిత మున్సిప ల్ అధికారులు, ప్రజాప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే శిలాఫలకాలు కాదు: సీపీఐ నాయకుడు సాకా రామకృష్ణ

## రూ.1,500 కోట్లలో రూ.33 కోట్లు ఖర్చు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వగలరా? అని ప్రశ్న

పిఠాపురం (ప్రజా సీమ )



అభివృద్ధి అంటే శిలాఫలకాలు, శంకుస్థాపనలు మాత్రమే కాదని సీపీఐ నాయకుడు సాకా రామకృష్ణ అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఏపీ డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ రెండురోజుల పర్యటనపై ఆయన మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విమర్శలు చేశారు.రూ.1,500 కోట్ల నిధులు తీసుకువచ్చామని చెప్పుకోవడం గొప్ప కాదని, దమ్ముంటే అందులో రూ.33 కోట్లు ఖర్చు చేసి ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న పేదలకు స్థలాలు ఇవ్వాలని సాకా రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సమస్యపై ప్రజలు ఆశలు పెట్టుకున్నప్పటికీ, పర్యటనలో ఆ సమస్యపై స్పష్టమైన పరిష్కారం చూపలేదని ఆరోపించారు.ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలను తరలించేందుకు డ్వాక్రా మహిళలు, యానిమేటర్లపై ఒత్తిడి తీసుకువచ్చి బస్సులు, ఆటోల ద్వారా జన సమీకరణ చేశారని ఆయన ఆరోపించారు. సభా ప్రాంగణం ఏర్పాట్లకు లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేయడం తప్ప ప్రజలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.అసలు అభివృద్ధి అంటే ఏమిటో ఎమ్మెల్యేకు అవగాహన ఉందా అని ప్రశ్నించిన ఆయన, చెరువు వాకింగ్ ట్రాక్‌లను సినిమా సెట్టింగ్‌లతో పోల్చుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం సరైన విధానం కాదన్నారు. పట్టణ విస్తరణ చేపట్టకుండా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నించారు.ఉప్పాడ గేట్ వద్ద రైల్వే బ్రిడ్జి పనులకు షాపులను తొలగించే పరిస్థితి ఉన్నప్పటికీ, కేంద్రం నుంచి నిధులు తెస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని సాకా రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఉప్పాడ సముద్ర తీరంలో రక్షణ గోడ పనులు చేపట్టకుండా వాటిని అభివృద్ధి కార్యక్రమాల జాబితాలో చేర్చడం సమంజసం కాదన్నారు.నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేసేందుకు తగిన అవకాశం కల్పించలేదని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను వినకుండా పర్యటనకు ఎందుకు వచ్చారు, ఎందుకు వెళ్లిపోయారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు.శిలాఫలకాలు, శంకుస్థాపనలతోనే అభివృద్ధి పూర్తయిందని భావిస్తే ప్రజలు స్థానిక ఎన్నికల్లో తగిన సమాధానం చెబుతారని సాకా రామకృష్ణ వ్యాఖ్యానించారు. సభలకు భారీగా జన సమీకరణ చేయాల్సి రావడం ద్వారా ప్రజల్లో ఉన్న వ్యతిరేకత స్పష్టమవుతోందని ఆయన విమర్శించారు

ప్రజాసీమ

# తీర ప్రాంతాన్ని పరిశీలించిన తహసీల్దార్





**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు**

పిఠాపురం: (ప్రజా సీమ )

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ తీర ప్రాంతాన్ని తహసీల్దార్ జి. చిన్నారావు మంగళవారం ఉదయం పరిశీలించారు.ఈ సందర్భంగా కొత్తపట్నం, సుబ్బంపేట, సూరాడపేట, మాయాపట్నం, జగ్గరాజుపేట తదితర సముద్ర తీర ప్రాంతాలను ఆయన బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం సుబ్బంపేట నుంచి ఎస్‌పీజీఎల్ శివారు ప్రాంతం వరకు తీర ప్రాంత పరిస్థితులను సమీక్షించారు.తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, సముద్రం ఉవ్వెత్తున ఎగసిపడే అవకాశం ఉన్నందున తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సూచించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నాయని తెలిపారు.అత్యవసర పరిస్థితులు తలెత్తితే ప్రజలు అధికారులను సంప్రదించాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రతి గ్రామానికి మండలస్థాయి అధికారులను ఇన్‌చార్జిలుగా ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించిన తహసీల్దార్.. ఇప్పటికే సముద్రంలోకి వెళ్లిన వారు వెంటనే తిరిగి రావాలని ఆదేశించారు. తీర ప్రాంత పరిస్థితులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు

## - జెసిబిని సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

మదనపల్లె (ప్రజా సీమ) :

మండల పరిధిలోని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ (ఏఎంసి) లోకల్ అథారిటీ భూముల్లో రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా కొంతమంది అక్రమంగా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గత కొన్ని నెలలుగా జెసిబిలతో మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఎవరికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా ఇసుక తవ్వకాలు చేస్తుంటే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు కూడా స్పందించి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారన్నారు.అయితే మళ్లీ యధావిధిగా అక్రమంగా మట్టిని తరలిస్తుంటే స్థానికులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేయగా విఆర్ఓ కత్తి నారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని అక్రమంగా మట్టిని తొవ్వుతున్న జెసిపిని నిలుపుదల చేసి,రూరల్ పోలీస్ వారికి అప్పగించారు.ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ (ఏఎంసి) లోకల్ అథారిటీ భూముల్లో అధికారులు అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే సహించేది లేదని,ఇకమీదట ఈ ప్రారంతంలో మట్టి,ఇసుక తవ్వకాలు జరుగగుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.



# వెలుగు సంస్థలో అట్టహాసంగా వినాయకుడి నిమర్జనోత్సం

## - ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగులు,వృద్ధులు

మదనపల్లె (ప్రజా సీమ) :

అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో మంగళవారం గణేశుని నిమర్జనోత్సవ సంబరాల సందడి వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వెలుగు చిన్నారులు మరియు వృద్ధులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది గణేష్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని వెలుగు సంస్థ ఆవరణంలో గణేశుని ప్రతిమను నిలపడం 9 రోజులపాటు నిత్యపూజలు జరపడం జరిగిందని తెలిపారు.9 రోజులపాటు పూజలు అందుకున్న గణేశున్ని బాణాసంచా,మేళ తాళాల మధ్యలో వెలుగు చిన్నారుల వృద్ధులు కేరింతల నడుమ ఉరేగించడం,రంగుల్లో మునుగుతూ,చిన్నారులు,వృద్ధులు మరియు సిబ్బంది నృత్యాల నడుమ కన్నుల పండుగలా గణేశుని నిమర్జనం జరిగింది.అనంతరం వెలుగు చిన్నారులకు,వృద్ధులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ స్వీటీ,స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఎస్.రాధమ్మ,జె.ఎన్.విజయ కుమారి,వెలుగు సిబ్బంది,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.





# మద్యం దుకాణాల లైసెన్సుల పునరుద్ధరణ గడువు 23 వరకు పొడిగింపు

(ప్రజా సీమ) :

ప్రకాశం జిల్లా పరిధిలో 2026--27 సంవత్సరానికి ఏ4 మద్యం దుకాణాల లైసెన్సుల పునరుద్ధరణకు దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. తొలుత సెప్టెంబర్ 21తో ముగియాల్సిన గడువును సెప్టెంబర్ 23 రాత్రి 11:59 గంటల వరకు పొడిగిస్తూ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.ప్రకాశం జిల్లాలో 124 జనరల్ మద్యం దుకాణాలు, 15 కల్లు గీత కార్మికుల దుకాణాలు కలిపి మొత్తం 139 దుకాణాలు ఉన్నాయి. వీటిలో సోమవారం రాత్రి 9 గంటల వరకు 103 దరఖాస్తులు పరిశీలించి లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ పూర్తి చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.మిగిలిన ఏ4 లైసెన్సుదారులు గెజిట్‌లో పేర్కొన్న నిబంధనలు, పన్నుల చెల్లింపు షెడ్యూల్‌ను పాటిస్తూ సెప్టెంబర్ 23లోగా పునరుద్ధరణ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు సూచించారు.

# గణపతి ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్

## వైఎస్సార్‌సీపీ నేత గోపిరెడ్డి

(ప్రజా సీమ) ::

ఈపూరు మండలానికి చెందిన గణపతి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.గణపతిని కొంతమంది వ్యక్తులు తీసుకెళ్లి దాడి చేశారని, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్టేట్‌మెంట్ ఇచ్చారని ఆయన తెలిపారు. అయితే పోలీసులు గణపతిని తాము తీసుకెళ్లలేదని చెబుతూ వీడియో విడుదల చేశారని పేర్కొన్నారు.వీడియోలోని వ్యక్తి, సమయం తదితర అంశాలపై తమకు సందేహాలు ఉన్నాయని, గణపతి స్టేట్‌మెంట్‌తో పాటు పోలీసుల వివరణను కూడా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. ఘటనలో పోలీసుల ప్రమేయం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గణపతి ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని గోపిరెడ్డి తెలిపారు. సమావేశంలో బొల్లా బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సేవలు అమూల్యమైనవి

## - చీరలు పంపిణీ చేసిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

మదనపల్లె (ప్రజా సీమ) :

మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని,పట్టణంలోని 26వ వార్డు నందు మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఏబిసి సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి చీరలు వితరణ చేశారు.మంగళవారం స్థానిక సొసైటీ కాలనీలో పార్క్ సచివాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నేడు జరిగే తన పుట్టిన రోజును పురస్కరించుకొని నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు అనవాయితీగా చీరలు,ఇవ్వడం,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలతో నిరాడంబరంగా జన్మదిన కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,స్వర్ణకారుల సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి,మదనపల్లె ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిగుర్తుచేశారు.తన పుట్టినరోజును ప్రతి ఏటా సేవా కార్యక్రమాలతో జరుపుకుంటామన్నారు.ఇదే విధంగా నేడు కూడా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.




# మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సేవలు అమూల్యమైనవి

## - చీరలు పంపిణీ చేసిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

మదనపల్లె (ప్రజా సీమ) :

మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని,పట్టణంలోని 26వ వార్డు నందు మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఏబిసి సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి చీరలు వితరణ చేశారు.మంగళవారం స్థానిక సొసైటీ కాలనీలో పార్క్ సచివాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నేడు జరిగే తన పుట్టిన రోజును పురస్కరించుకొని నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు అనవాయితీగా చీరలు,ఇవ్వడం,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలతో నిరాడంబరంగా జన్మదిన కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,స్వర్ణకారుల సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి,మదనపల్లె ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి గుర్తుచేశారు.తన పుట్టినరోజును ప్రతి ఏటా సేవా కార్యక్రమాలతో జరుపుకుంటామన్నారు.ఇదే విధంగా నేడు కూడా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.




# మహాగణపతి ఊరేగింపును ప్రారంభించిన చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య యాదవ్

(ప్రజా సీమ) :

చీరాల ఎంజీసీ మార్కెట్‌లో వస్త్ర వ్యాపారుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాగణపతి ఊరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్ మంగళవారం ప్రారంభించారు.ఎంజీసీ మార్కెట్‌లోని శ్రీ ఇష్టసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహాగణపతి ఊరేగింపును ప్రారంభించారు. గత 35 ఏళ్లుగా ఇక్కడ గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది 36వ వార్షికోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ డెవలప్‌మెంట్ సొసైటీ, టెక్స్‌టైల్స్ మర్చంట్స్ అసోసియేషన్, మందిర కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఎంజీసీ మార్కెట్ చైర్మన్, వస్త్ర వ్యాపారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# చందవరం గ్రామంలో రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ ఆదేశం

## చందవరం అభివృద్ధికి మరో ముందడుగు

(ప్రజా సీమ):

దొనకొండ మండలం చందవరం గ్రామంలోని బౌద్ధ స్తూపం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ పి. రాజబాబు మంగళవారం అధికారులతో కలిసి పరిశీలన చేపట్టారు. దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రజలు, పర్యాటకులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన కలెక్టర్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# గిద్దలూరులో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

(ప్రజా సీమ) ::

పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు కొత్తగా 42 నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా ఇంటింటికీ నీరు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో ఇంటికి 800 లీటర్ల చొప్పున నీరు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి భూగర్భ జలాలు పడిపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడిందని తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించి ప్రభుత్వ చర్యలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వాటర్ బోర్డు సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




# బాపట్ల జిల్లా అభివృద్ధిపై సమీక్ష

(ప్రజా సీమ) :

బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీసీ హాల్‌లో జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్తో కలిసి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.సమావేశంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఎమ్మెల్సీలు టి. మాధవరావు, పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.




# వినాయక చవితి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రత్యేక పూజలు

(ప్రజా సీమ) :

కోట్ల బజార్ లక్ష్మీ నాని సమ్మర్ స్పెషల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17వ వార్షికోత్సవ వినాయక చవితి ఉత్సవాల్లో చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక పందిరిలో ఏర్పాటు చేసిన గణనాథుని ప్రతిమను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే మాలకొండయ్యను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగల్లో ఒకటన్నారు. భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తే ఆయన కటాక్షంతో సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ సతీష్ కు రికార్డు అందజేసిన ఎస్పీ తుహిన్ సిన్హా

(ప్రజా సీమ) ::

విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పాయకరావుపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పొన్నాడ సతీష్ ను మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. అనకాపల్లిలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో సతీష్ సేవలను కొనియాడుతూ సతీష్ కు రికార్డు అందజేసి అభినందించారు. మూడు నెలల క్రితం పాయకరావుపేట పట్టణంలోని దుర్గా నగర్ లో ఒకేరోజు రాత్రి మూడు స్కూటీలు దొంగలు అపహరించుకుపోయారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసును ఛాలెంజింగ్ గా తీసుకున్న కానిస్టేబుల్ సతీష్ సుమారు పది రోజులపాటు ట్రేస్ చేసి మూడు స్కూటీలను రికవరీ చేశారు. దీంతో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సతీష్ కు ఈ రికార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మోహన్ రావు, నర్సీపట్నం డీఎస్పీ పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నుంచి రివార్డు సాధించిన కానిస్టేబుల్ సతీష్ ను పాయకరావుపేట సిఐ ఎం వినోద్ బాబు, ఎస్సైలు జుత్తు పురుషోత్తం, మహమ్మద్ ఆలీ, ఎస్ సన్యాసిరావు, ఏఎస్ఐ జెర్రిపోతుల గోవిందరావు, యజ్జల తాతయ్యలు, చింతలపూడి లచ్చన్న దొర, హెడ్ కానిస్టేబుళ్ళు కిరణ్, గోవిందరావు స్టేషన్ సిబ్బంది అభినందించారు.




# బేస్తవారిపేట మరియు సోమవారి పేట గ్రామాలలో పోలం పిలుస్తుంది కార్యక్రమం

(ప్రజా సీమ) :

బేస్తవారిపేట మరియు సోమవారిపేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ పాల్గొని ముందుగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామసభలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కేవైసీ లేకపోతే పంట నమోదు పూర్తయినట్టు కాదని తెలిపారు. అలాగే త్వరలో పిఎం కిసాన్ 24వ విడత నిధులు జమ కానున్న నేపథ్యంలో రైతులు ఇంకా కొంతమంది పిఎం కిసాన్ డబ్బులు జమ అయిన వారు ఫార్మర్ రిజిస్ట్రీచేయించుకోలేదని వెంటనేరైతుసే వకేంద్రంసిబ్బందిని సంప్రదించి చేయించుకున్నట్లయితే కొనసాగిం పు జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో చిరుధాన్యాలు సాగు చాలా మేలని తెలిపారు రైతులు రబీలో మొక్కజొన్న విత్తనోత్పత్తి కాకుండా కమర్షియల్ వేసుకున్నట్లయితే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోలు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. రైతులు చిరుధాన్యాలైన సజ్జ కొర్ర వరిగ వేసుకుని రైతులకు ప్రభుత్వం ద్వారా విత్తనాలు, పురుగుమందులు, మరియు సూక్ష్మ పోషకాలు, ప్రోత్సాహకం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.



# చందవరం బౌద్ధ స్థూపాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

-- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

(ప్రజా సీమ) ::

కురిచేడు మండలం కాశీపురం గ్రామంలోని చారిత్రక చందవరం బౌద్ధ స్థూపాన్ని అభివృద్ధి చేసి ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల అధికారులతో ఆమె బౌద్ధ స్థూపాన్ని సందర్శించారు.ప్రపంచ ప్రఖ్యాతి చెందిన బౌద్ధ స్థూపాల్లో చందవరం బౌద్ధ స్థూపానికి ప్రత్యేక గుర్తింపు ఉందని గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి సమీపంలో గుండ్లకమ్మ నది ఉండటంతో పాటు బెంగళూరు--చెన్నై--హైదరాబాద్ జాతీయ రహదారులకు అందుబాటులో ఉండటం పర్యాటక అభివృద్ధికి అనుకూలమన్నారు. స్థూపాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.చారిత్రక ప్రాధాన్యం కలిగిన చందవరం బౌద్ధ స్థూప ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో కల్చరల్ డైరెక్టర్ మల్లికార్జునరావు, పురావస్తు శాఖ అధికారులు, ఐడీసీ ప్రాజెక్టు ఎండీ శ్రీనివాస్, టీడీపీ నాయకులు, స్థానిక నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.





# అద్దంకిలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

60 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణమే లక్ష్యం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

(ప్రజా సీమ) :

అద్దంకి నియోజకవర్గ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.ఇప్పటివరకు 3,921 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం 3,414 మందికి రూ.21 కోట్లు చెక్కులు.. 507 మందికి రూ.10 కోట్ల ఎల్‌వోసీలు నియోజకవర్గంలో 25 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం.. మొత్తం 60 నిర్మాణమే లక్ష్యం సీఎస్ఆర్ నిధులతో మరో 100 స్కూటర్లు దివ్యాంగులకు అందజేస్తాం ఆరో తరగతి విద్యార్థులకు 2,000 సైకిళ్ల పంపిణీ మేదరమెట్లలో రెండు షటిల్ కోర్టుల ఏర్పాటు మంగళవారం మేదరమెట్లలోని ఎస్‌బీ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ పి. రాజాబాబు, ఆర్డీవో జ్యోతికుమారి, అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్యక్రమంలో సుమారు 119 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసినట్లు తెలిపారు.

నియోజకవర్గంలో ఇప్పటివరకు 3,921 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినట్లు చెప్పారు. ఇందులో 3,414 మందికి రూ.21 కోట్ల మేర చెక్కులు, 507 మందికి రూ.10 కోట్ల విలువైన ఎల్‌వోసీలు అందించినట్లు వివరించారు.నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులతో 23 కమ్యూనిటీ హాళ్లు, ఎంపీ సహకారంతో మరో రెండు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. మొత్తం 60 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రధానంగా పింఛన్లు, భూ సమస్యలు, ఇతర స్థానిక సమస్యలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వాటిని సత్వరం పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్లకు నగదు చెల్లింపులు, పింఛన్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.సీఎస్ఆర్ నిధులతో 32 మంది దివ్యాంగులకు స్కూటర్లు అందజేశామని, త్వరలో మరో 100 స్కూటర్లు అందిస్తామని మంత్రి తెలిపారు. ఆరో తరగతి విద్యార్థులకు 2,000 సైకిళ్లు అందించనున్నట్లు









వెల్లడించారు. ప్రజలకోరిక మేరకు మేదరమెట్లలో రెండు షటిల్ కోర్టులు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# బాపట్ల జిల్లా అభివృద్ధిపై సమీక్షించిన డీడీఆర్‌సీ

(ప్రజా సీమ) ::

బాపట్ల జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీసీ హాల్‌లో జరిగింది. రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలు, ప్రభుత్వ పథకాల అమలు, శాఖల వారీగా జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై చర్చించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఎమ్మెల్సీలు టి. మాధవరావు, పోతుల సునీత, ఎమ్మెల్యేలు నక్క ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మ రాజు, ముద్దులూరి మాలకొండయ్య, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తదితరులు పాల్గొన్నారు.అలాగే ఇన్‌చార్జి డీఆర్వో లవన్న, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు ఏ. హరికుమార్, నరసింహారావు, బి. శ్రీదేవి, డీఎఫ్ఓ సౌజన్య, సీపీఓ ఏ.ఎస్. రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

వై.పాలెం, గిద్దలూరు రూరల్ సర్కిల్‌లలో క్రైమ్ సమీక్ష సమావేశాలు

(ప్రజా సీమ) ::

మార్కాపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వై.పాలెం, గిద్దలూరు రూరల్ సర్కిల్‌లలో క్రైమ్ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. వై.పాలెం సీఐ సర్కిల్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో సమావేశమై పోలీస్ స్టేషన్ల వారీగా నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలు, స్మార్ట్ పోలీసింగ్‌పై సమీక్షించారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నేర నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఆదేశించారు.అదేవిధంగా గిద్దలూరు రూరల్ సర్కిల్ సీఐ ఎస్ఐలతో సమావేశం నిర్వహించి సీడీ ఫైళ్లను పరిశీలించారు. కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించి, త్వరిత పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక వ్యక్తులు, ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైన బైండోవర్ చర్యలను చట్టప్రకారం చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణ, వేగవంతమైన దర్యాప్తు, సమర్థవంతమైన ఎన్ఫోర్స్‌మెంట్‌తో ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.




# గ్రామాల్లో "పల్లె నిద్ర"తో ప్రజలకు మరింత చేరువగా పోలీసులు

ప్రజల సమస్యలు తెలుసుకుని భద్రతపై అవగాహన కల్పించిన పోలీసు అధికారులు

(ప్రజా సీమ) :

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు పోలీసు శాఖను చేరువ చేసేందుకు "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాల్లో రాత్రి బస చేసి ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, ఇబ్బందులు, భద్రతకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితి, అసాంఘిక కార్యకలాపాలు, మహిళలు, బాలికల భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని, తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు.ప్రజలతో మమేకం.గ్రామాల్లో భద్రతకు భరోసా."పల్లె నిద్ర"తో ప్రజలకు మరింత చేరువగా ప్రకాశం జిల్లా పోలీసులు.

